**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 11 జూలై, 2020.

## సచివాలయాల్లో యూజర్ చార్జీల వసూలు ఆలోచన విరమించుకోవాలి

గ్రామ/ వార్డు సచివాలయ సేవలకు ఇకపై యూజర్ చార్జీలు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. మీసేవా కేంద్రాల్లో వసూలు చేస్తున్న మాదిరిగానే సచివాలయాల్లో కూడా వసూలు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్లు పత్రికా వార్తల ద్వారా తెలుస్తున్నది. దీనికి సంబంధించిన నిజనిజాలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరుతున్నాము.

యూజర్ ఛార్జీల వసూలు ఆలోచన/ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామ, వార్డు సచివాలయ లక్ష్యానికి ఇది విరుద్ధం. సామాన్య ప్రజానీకానికి ఇది భారం అవుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచనకు స్వస్తి చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి